www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 23 | జూలై | 2026
పేజీలు : 8

# రోడ్డును ఆక్రమించిన ఘనుడు



-పరిశీలనే తప్ప పట్టించుకోని అధికారులు

-కలెక్టర్ గారూ మీరైనా స్పందించండి

2లో..



# నీకు..నాకు చెరో సగం..!



-తీరు మారిన పైరవీలు

-అవినీతి అడ్డాలుగా మారుతున్న ప్రభుత్వ కార్యాలయాలు




**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఇతర చోట్ల తమ పనులు జరిపించుకునేందుకు లేదా త్వరితగతిన పూర్తి చేయించుకునేందుకు సమాజంలో పలుకుబడి కలిగిన వారిని లేదా కార్యాలయాలతో సంబంధం ఉన్న వ్యక్తులను ఆశ్రయించడం అనాధిగా వస్తున్నదే. తమ పలుకుబడిని ఉపయోగించి ప్రజలకు దన్నుగా నిలవడం, వీలైనంత త్వరగా పనులు జరిపించి స్వాంతన చేకూర్చడం జరిగేదే. ఇదే సమయంలో అధికారులు ప్రజలను తిరస్కార భావంతో చూసినా, పనులు చేసేందుకు నిరాకరించినా లేదా లంచాలు అడిగినా స్థానిక రాజకీయ నాయకులు అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం, సక్రమంగా పనులు జరిగేటట్లు చూడటం చేస్తుండే వారు. కానీ ఇప్పుడు సీను రివర్స్ అయింది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నిరంతరం తిరిగే వారు పైరవీ కారులుగా మారి అధికారులకే అవినీతి పాఠాలు నేర్పుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడో ఓ చోట మినహాయిస్తే మిగిలిన చోట్ల కాసులు చెల్లిస్తేనే కాగితాలు కదులుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల నుంచి వసూళ్లు చేసి నీకో సగం నాకో సగం అన్న రీతిలో రాజకీయ పైరవీకారులు వ్యవహరిస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ కార్యాలయాలు, ఎంపిడివో కార్యాలయాలు, ఇంకా ఇతర ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ ఇదే తంతు. మరి కొందరైతే ఓ అడుగు ముందుకేసి తమను సంప్రదించకుండా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లారన్న సమాచారం తెలిసిన వెంటనే ఆ పనులు జరగకుండా అధికారులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారు. దీని వల్ల ప్రజలు తప్పనిసరిగా తమ పనులు నెరవేర్చుకునేందుకు ఎంతో కొంత చెల్లించక తప్పడం లేదు. రెండవది రాజకీయ నాయకులు తాము చెప్పిన పనిచేసే అవినీతి అధికారులకు

మిగతా 2లో..

# ఖమ్మంకు రాజీవ్ లింక్ కెనాల్ వరం






-వివి పాలెం డిప్‌కట్ వరకు గోదావరి జలాలు

-రూ. 90 కోట్లతో రెండు లక్షల ఎకరాలకు సాగు నీరు

-ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

-గోదారమ్మకు ప్రత్యేక పూజలు చేసిన మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** తెలంగాణ నీటి పారుదల రంగ చరిత్రలోనే రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం ఒక అద్భుత ఘట్టమని సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖ మ్మం నేలకు గోదావరి జలాలు రావడం తన జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేని తీపి జ్ఞాపకమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం డిప్‌కట్ వద్ద రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా పారుతున్న గోదావరి జలాల ప్రవహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి పరిశీలించి జలాలకు హారతి ఇచ్చి గోదారమ్మకు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ రూ. 90 కోట్ల వ్యయంతో రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణాన్ని పూర్తి చేశామని ఈ కెనాల్ ద్వారా సుమారు రెండు లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయన్నారు. వైరా రిజర్వాయర్ నుంచి వి. వెంకటాయపాలెం డిప్ కట్ వరకు రివర్స్ (ఎదురీదుతూ) గోదావరి జలాలు

మిగతా 2లో..

# అటకెక్కిన రాజీవ్ యువ వికాసం..!

- పథకం అమలుపై నీలినీడలు
- అయోమయంలో దరఖాస్తు దారులు
- కొరవడిన స్పష్టత, ఎదురుచూపులు
- ఇకనైనా ఆదుకోండీ




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలు అటుకెక్కినట్లేనా ? రెండేళ్ల క్రితం ఈ పథకం తెరమీదికి రాగా ఆన్‌లైన్ చేసుకున్న యువత యూనిట్ల కోసం ఎదురు చూస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సుమారు 60 వేల మంది రాజీవ్ యువశక్తి కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకున్నారు.అయితే ప్రస్తుతం ఈ పథకంపై ప్రభుత్వం నోరు మెదపక పోవడంతో దరఖాస్తు దారులు నిరాశకు గురవుతున్నారు. రాజీవ్ యువవికాసం పేరు తో ప్రభుత్వం 2025 జూన్ 2 నుంచి అర్హులైన లబ్దిదారులకు యూనిట్లు మంజూరు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించింది. ఎస్సి,ఎస్టి,బిసి, మైనార్టీ యువత నుండి లక్షల్లో దరఖాస్తులు అందాయి. పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించి చివరికి వాయిదా వేశారు. 2025 జూన్ లో రూ.50 వేల నుంచి రూ.1 లక్ష యూనిట్ల పథకం, జూలైలో రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలు, ఆగస్టులో రూ.2 లక్షల నుండి రూ.3 లక్షల యూనిట్‌లు, సెప్టెంబర్ రూ.3లక్షల నుండి రూ.4 లక్షల యూనిట్లను అందించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కావడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు యువత యూనిట్ల కోసం ఎదురుచూస్తోంది.

**పూర్తయిన పరిశీలన :** గ్రామస్థాయి నుండి మొదలుపెట్టి పురపాల స్థాయి వరకు పరిశీలన పూర్తి చేశారు. ఈ పరిశీలనలో కమిటి చైర్మన్లు, కార్పొరేషన్ల ప్రతినిధులు, ప్రత్యేకాధికారులు, బ్యాంకర్లు డిఆర్‌డిఏ ప్రతినిధులు ఉన్నారు. 202627 వార్షిక బడ్జెట్‌లోనూ రెండో సారి ఈ పథకం అమలు కోసం రూ.6వేల కోట్లను ప్రభుత్వం ప్రతిపాదించింది. దీంతో ఈ సారైనా నిధులు విడుదల చేయకపోతారా అనే ప్రశ్నలు యువతలో మెదులుతున్నాయి.

**యూనిట్లు ఐదు రకాలు :** రాజీవ్ యువవికాసం క్రింద అందించే యూనిట్లను ప్రభుత్వం ఐదు రకాలుగా విభజించింది. 50 వేల యూనిట్లకు సంబంధించి మాత్రమే 100 శాతం సబ్సిడి

మిగతా 2లో..

# నీకు..నాకు చెరో సగం..!

**(మొదటిపేజీ తరువాయి)**

బాసటగా నిలుస్తున్నారు. అవసరమైతే ప్రజాప్రతినిధులతో చెప్పించి మరీ వారు కొనసాగే విధంగా రాజకీయ ఒత్తిడి తీసుకు వస్తున్నారు. బోనకల్ మండలంలో రెవెన్యూ అధికారుల పై వేటు వెనక పలు ఆశ్చర్యకర సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. మండలంలో ప్రతి పనికి ఓ రేటు కట్టి రాజకీయ నాయకుల ద్వారా వసూళ్లు చేసి తమ చేతికి మట్టి అంటకుండానే అవినీతి సొమ్ము ఇంటికి చేర్చుకుంటున్నారు. ఇది ఒక బోనకల్ రెవెన్యూ కార్యాలయానికే పరిమితం కాలేదు. ప్రతి మండలంలో ఇదే తంతు. ముఖ్యంగా భూమికి విలువ పెరిగిన తర్వాత భూ సమస్యలు రెవెన్యూ అధికారులకు ఓ వరంగా మారాయి. ఓ సర్పంచ్ తన భూ సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారిని ఆశ్రయిస్తే మీరు ఎవరు ఏమిటి అన్న విషయం తెలియకుండానే రూ. 25వేలు ఇస్తే పని చేస్తా అంటూ డిమాండ్ చేయడంతో సర్పంచ్ అవాక్కు అయ్యారు. నేను ఫలానా అని చెప్పగానే కాస్త భుజాలు తడుముకున్న డబ్బుల విషయంలో మాత్రం రాజీ పడలేదట. మట్టి, ఇసుక దందాల్లో ఇప్పుడు అధికార పార్టీ లేదా రాజకీయ పార్టీల నేతలే ఉండడంతో అధికార యంత్రాంగం కూడా చర్యలు తీసుకోకపోగా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ వారు ఇచ్చింది పుచ్చుకుంటున్నారు. కొందరు చెల్లింపులు జరుపుకోలేక ఉన్నతాధికారులను ఆశ్రయించిన ఫలితం దక్కడం లేదు. విచారణ పేరుతో జాప్యం చేయడం తప్ప చర్యలు శూన్యం. ఎందుకంటే విచారణలో నిజాలు బయటకు వచ్చినా, చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా రాజకీయ నేతల పలుకుబడితో చర్యలు తీసుకునేందుకు అడ్డంకిగా మారుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో పైరవీల జోరును అరికట్టకపోతే భవిష్యత్తులో సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాల మెట్టు ఎక్కే అవకాశం లేకుండాపోతుంది. దీనికి తోడు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు చెప్పే మాటలు చర్విత చరణమవుతున్నాయి. వేరే పనిలో ఉన్నాం, సర్వర్ పని చేయడం లేదు, పరిశీలిస్తున్నాం, మీ పని ఒక్కటే కాదుగా అంటూ చాలా ఉన్నాయంటూ రోటిన్ సమాధానం ఇస్తున్నారు. పైరవీకారులు వస్తే మాత్రం కుర్చీలు వేసి వారి పనులను చక్కబెట్టి పంపుతున్నారు. దీని వెనక ఉన్న మతలబు అందరికీ తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు పైరవీకారుల గుప్పెట్లోనే ఉన్నాయి. పోస్టింగులు సైతం పైరవీకారులే ఇప్పిస్తుండటం పోస్టింగుల కోసం అధికారులు, రాజకీయ నేతలను ఆశ్రయిస్తుండటం జరుగుతుంది. మొత్తంగా ఈ పైరవీకారుల జోరుకు కళ్లెం వేసి అవినీతిని నిలువరిస్తే తప్ప సామాన్యులకు న్యాయం దక్కే అవకాశం లేదు. నీకో సగం నాకో సగం రీతిన పనిచేసే అధికారులపైన మట్టి, ఇసుక, ఇతర దందాలను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డును ఆక్రమించిన ఘనుడు

**ప్రజాపక్షం/ చింతకాని :** 1970 దశకంలో అప్పటి ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేసింది. నిరుపేదలకు నివాస స్థలాలను కేటాయిస్తున్న క్రమంలో 1976లో చింతకాని మండలం నేరడ గ్రామంలో నిరుపేద దళితులకు నివాస స్థలాలను పంపిణీ చేశారు. కొన్నేళ్ల తర్వాత ఆ నివాస స్థలాలను కొనుగోలు చేసి పంట పొలాలుగా మార్చడంతో పాటు నివాస స్థలాల కోసం కేటాయించిన 40 అడుగుల రోడ్డును ఆక్రమించారు. 100 మీటర్ల పొడవు, 40 అడుగుల వెడల్పు గల రోడ్డును ఆక్రమించి యధేచ్ఛగా వినియోగించుకుంటున్న ఈ ఘనుడి విషయాన్ని పలుమార్లు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. అధికారులకు ఫిర్యాదు చేయడం వారు వచ్చి పరిశీలించడం జరుగుతుంది. ఉన్నతాధికారులను ఆశ్రయిస్తే మండల రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడం, మండల రెవెన్యూ అధికారులు గ్రామానికి వచ్చి పరిశీలించి ఆ తర్వాత ముఖం చాటేస్తున్నారు. రోడ్డుతో పాటు ఇండ్ల స్థలాల లబ్ధిదారుల జాబితా, అందుకు సంబంధించిన మ్యాపు, ఇతర రెవెన్యూ ఆధారాలను సమర్పించడంతో పాటు ప్రస్తుత పరిస్థితిని వ్రాత పూర్వకంగా తెలియజేసినా అధికారులు స్పందించకపోవడం వెనక పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు స్వయంగా అధికారులను కలిసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరినా పట్టించుకోవడం లేదు. మండల అధికారులను ఆక్రమణదారులు తమ పైరవీలతో కట్టడి చేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

**కలెక్టర్ గారు మీరైనా స్పందించండి :**

భూ ఆక్రమణల పట్ల తక్షణ చర్యలు తీసుకుంటున్న ఖమ్మంజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అయినా ఈ భూ ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. 50 ఏళ్లుగా దళితులకు కేటాయించిన నివాస స్థలాలను కొనుగోలు చేసి పంట పొలాలుగా మార్చడంతో పాటు 40 అడుగుల రహదారిని ఆక్రమించిన విషయమై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఖమ్మంకు రాజీవ్ లింక్ కెనాల్ వరం

**(మొదటిపేజీ తరువాయి)**

తరలిస్తున్నామన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మంచుకొండ చెరువుకు గోదావరి జలాలను తరలించి అక్కడి నుంచి మున్నేరుకు ఆ నీటిని తరలించి ఖమ్మం నగరానికి నీటి ఎద్దడి లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి దయ కటాక్షాలతో సీతారామ ప్రాజెక్టు ద్వారా ఎన్నో ఏళ్ల నాటి నా కల నెరవేరిందని కరువు నేలలకు గోదావరి ప్రవహాన్ని తీసుకురావడం నా జీవితంలో అతిపెద్ద విజయమని మంత్రి తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వర్షాభావ పరిస్థితులపై రైతులకు మంత్రి పలు సూచనలు చేశారు. 1977లో వచ్చిన తీవ్ర ఎల్‌నినో కంటే ప్రస్తుత వైపరీత్యాలు, ఎల్‌నినో ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంటుందని తెలిపారు. వర్షాలు కురుస్తాయన్న నమ్మకంతో రైతులు వరి నాట్లు వేయవద్దని దానికి బదులుగా ఆయిల్ ఫామ్, చిరు ధాన్యాలు, అపరాలు, ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. తాగునీటికే మొదటి ప్రాధాన్యమని పాలేరు, వైరా రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఉన్న నీటిని కేవలం తాగునీటి అవసరాలకే ప్రాధాన్యతగా కేటాయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. యూరియా కొరతపై రాజకీయ లబ్ధి తగదని అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల వల్లనే యూరియా సరఫరాలో కొంత నెమ్మది నెలకొందన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు రాజకీయ లబ్ధి కోసం రైతులను రెచ్చగొడుతున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు కావాల్సిన ఎరువులను ఈ యాప్ ద్వారా సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విబి జీ రాం జీ పథకంలో భాగంగా కాలువలో పేరుకుపోయిన పూడికతీత పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మొక్కుబడిగా మారకూడదని, విద్యుత్ లైన్ల క్రింద మొక్కలు నాటడం వల్ల వాటిని మరల నరికి వేయాల్సి వస్తుందని అందుకు అదనపు ఖర్చు అవుతుందన్నారు. సరైన స్థలాల్లోనే మొక్కలను నాటాలన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో ఉమ్మడి ఖమ్మంజిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెడతామని మంత్రి తుమ్మల తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టులలో నీటి లభ్యత చాలా తక్కువగా ఉందని రాబోయే రోజుల్లో వర్షాలు కురవకపోతే తాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు గోదావరి జలాలను వైరాకు తరలించామని ప్రస్తుతం రాజీవ్ కాలువ సెటర్లను మూసివేసి గోదావరి నీటిని తిరిగి ఖమ్మం వైపుకు మరలించి పాలేరు జలాశయాన్ని నింపే అవకాశాలను ఇంజనీర్లు, నిపుణులు పరిశీలిస్తున్నారన్నారు. ఈ ప్రక్రియను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. ఈ ప్రయోగం ద్వారా తాగునీటి సమస్యను అధిగమించగలమన్న విశ్వాసం ఉందన్నారు. అధికారులు సూచించినవిధంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి ఖాదర్‌బాబా, ఎఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, సర్పంచ్ కాపా ఆదినారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నీటిపారుదల శాఖ ఎస్‌ఈలు శ్రీనివాస్‌రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, ఆత్మ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్లు రావూరి సైదబాబు, తాతా రఘురాం, తహసీల్దార్ శ్వేత, ఉప సర్పంచ్ ప్రవీణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవ్‌సింగ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అనంతరం ఖమ్మం నగరంలోని మూడు, నాలుగు, ఐదు డివిజన్లలో యుఐడిఎఫ్ నిధులు రూ. 1.75 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, సిసి కాలువ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.

# అటకెక్కిన రాజీవ్ యువ వికాసం..!

**(మొదటిపేజీ తరువాయి)**

ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రూ.1 లక్ష యూనిట్‌కు రూ.90వేలు ప్రభుత్వం రూ.10 బ్యాంకు రుణం, రూ.2 లక్షల యూనిట్‌లో రూ.1.60 లక్షలు ప్రభుత్వం రూ.40 వేలు బ్యాంకురుణం, రూ.3లక్షల యూనిట్‌కు రూ.2.10 లక్షలు ప్రభుత్వం రూ.90వేలు బ్యాంకు రుణం, రూ.4లక్షల యూనిట్‌లో రూ.2.80 లక్షలు ప్రభుత్వం రూ.1.20 లక్షలను బ్యాంకు రుణంగా అందించే నిర్ణయం చేశారు. కానీ ఇప్పటి వరకు రూ.50 వేలు అందింది కూడా లేదు. ఈ జూన్ 2వ తేది నాటికి పథకానికి ఏడాది ఈడు వచ్చిన ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. దీంతో నిరుద్యోగ యువత ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**జాడలేని పథకం :** రాజీవ్ యువ వికాసం పథకం 2025 ఫిబ్రవరి నెల్లో మార్గదర్శకాలు జారీ అయ్యాయి. మే నెల్లో అర్హులను మండల స్థాయి కమిటీలు ఎంపిక చేయాలి. ఎంపిక ఆమోదం పొందిన తర్వాత 2025 జూన్ 2 నుంచి 9వ తేది వరకు లబ్దిదారులకు రుణాల మంజూరీ పత్రాలు అందించాలి.ఈ తతంగం పూర్తయ్యేంత వరకు ప్రభుత్వం అధికారులను ఉరుకులు పరుగులు పెట్టించడంతో పాటు యువతలో ఆశలు రేకెత్తించింది. కానీ ఇప్పటి వరకు రాజీవ్ యువ వికాసం జాడే లేదు. ఇప్పటికైనా రుణాలు అందించి ఆదుకోవాలని నిరుద్యోగ యువత కోరుతున్నారు.

# నాలుగు గదుల్లో రెండు పాఠశాలలా..?

**-ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పోతినేని**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** నాలుగు గదుల్లో రెండు పాఠశాలలు ఎలా నిర్వహిస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముగ్గురు మంత్రులు సకల సౌకర్యాలతో క్వార్టర్స్‌లో ఉంటున్నారని కానీ దేశ భవిష్యత్తును నిర్వహించే పాఠశాలలకు మాత్రం భవనాలను నిర్మించడం లేదని ఆయన ఆరోపించారు. ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని పలు పాఠశాలలను బుధవారం సందర్శించారు. వికలాంగుల కాలనీలోని శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను,రమణగుట్టలో నాలుగు గదుల్లో రెండు పాఠశాలలు నిర్వహించడాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ రజకవీధిలోని పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ఇక్కడ ఉన్న విద్యార్థులకు రమణగుట్ట పాఠశాలకు వెళ్తున్నారని ఆయన తెలిపారు. ఏళ్ల తరబడి మంత్రులకు, ఇతర ఉన్నతాధికారులకు విజ్ఞప్తులు చేసినా పాఠశాల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయలేదన్నారు. నిధులు మంజూరుచేయని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని పాఠశాలల స్థాయిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వై. విక్రం, నాయకులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, జబ్బార్ పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎల్‌నినోపై అవగాహన సదస్సులు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎల్ నినో ప్రభావంపై గ్రామపంచాయతీలలో రోజుకు రెండు గ్రామపంచాయతీలలో సర్పంచులు పాలకవర్గం మండల స్థాయి అధికారులు ఆధ్వర్యంలో గ్రామసభ లు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారిని రూపా తెలిపారు. కల్లూరులోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 23 నుంచి ఆగస్టు 8 వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు అధికారుల సమక్షంలో నిర్ణయించారు. వర్షపాతం వాతావరణం, పంటల సాగు పరిస్థితి భూగర్భ జలాలు, సాగునీరు తాగునీరు, విద్యుత్ సరఫరా, పశు సంపద పశు గ్రాశం తదితర అంశాలపై 8 శాఖ అధికారులు ఈ గ్రామ సభలలో పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏవో లు తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు రైతులను ప్రజలను కోరారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దివాకర్ బుధవారం పలు అంశాలపై సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. కల్లూరు లో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు సబ్ రిజిస్టర్ కార్యాలయంతో పాటు పలు అంశాలపై సమీ క్ష సమావేశం నిర్వహించారు. కొన్ని సంవత్సరాలుగా సబ్ రిజిస్టర్ కార్యాలయం కోర్టులో పెండింగ్ ఉండటంతో దీనిపై కూడా చర్చ జరిగినట్లు తెలియ వచ్చింది. అదేవిధంగా ఎన్ఎస్పి ఆవరణలో పది ఎకరాలు స్థలంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణానికి చర్చలు జరిగినట్లు తెలియ వచ్చింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా రిజిస్టర్ అధికారి శ్రీనివాస్, సబ్ రిజిస్టర్ రాజేష్, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చలు నిర్ణయాలు జరిగాయి.

# రిటైర్డ్ హెచ్ఎం భాస్కర్‌రావు మృతి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** మండలంలోని చెరువుమాధారం గ్రామానికి చెందిన రిటైడ్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రేపాల భాస్కర్ రావు (86) మృతి చెందారు. మండలం లోని బుద్దారం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పని చేసి పదవీ విరమణ పొందారు. ఇటీవల అనారోగ్యంతో భాదపడుతూ బుధవారం మృతి చెందాడు. ఆయన మృతదేహం ను స్వగృహం చెరువుమాధారంలో అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రైళ్ల నిలుపుదలపై డిఆర్ఎంకి ప్రజల విజ్ఞప్తి




**ప్రజాపక్షం/మధిర:** విజయవాడ రైల్వే డివిజన్ డిఆర్ఎం మోహిత్ సోనిక్య బుధవారం మధిర రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను సమీక్షించడం జరిగింది. ఎన్నో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసిన మధిర రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకులకు అవసరమైన కీలక రైళ్లకు నిలుపుదల సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు ప్లాట్‌ఫారమ్‌లతో ఆధునీకరించినప్పటికీ, ప్రయాణీకులకు ఉపయోగపడే ప్రధాన రైళ్లు మధిరలో నిలవకపోవడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు రైళ్ల నిలుపుదలకై ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీలో దాడి.. సత్తుపల్లిలో ర్యాలీ

**-నీట్ అంశంపై కాంగ్రెస్ నిరసన..**
**-కేంద్రంపై విమర్శలు, పరిహారం డిమాండ్**
**-కన్నీరు పెట్టుకున్న ఎమ్మెల్యే దంపతులు**




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ వ్యవహారం, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్‌కి నిరసనగా సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు ఐదు వేల మందితో చేపట్టిన ఈ ర్యాలీలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముందుగా విద్యార్థులపై జరుగిన లాఠీచార్జ్ వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించగా వాటిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నారులను కొట్టడానికి మీకు చేతులు ఎలా వచ్చాయంటూ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ కారణంగా దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని, ఈ ఘటనల నేపథ్యంలో మృతి చెందిన 22 మంది విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ వైఫల్యం వల్లే ప్రశ్నాపత్రాల లీకేజీలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని కోరారు. పార్లమెంట్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని ఆమె విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, విద్యార్థుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర



ప్రభుత్వంపై ఉందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరాహార దీక్ష చేస్తున్నప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా 20 రోజులకు పైగా నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన సోనం వాన్‌చుక్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని నివాసం వద్ద నిరసన చేపట్టిన సందర్భంగా ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా అక్రమంగా నిర్బంధించడం మోదీ చేతకానితనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఇది రాజకీయాల కోసం చేసే ఉద్యమం కాదని, దేశ యువత భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ రిహానా కమల్ పాషా, వైస్ చైర్‌పర్సన్ బొంతు సుమలత, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకుడు కమల్ పాషా, ప్రైవేటు పాఠశాలలు కళాశాలల యాజమాన్యాలు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జి బీజేపీ నియంతృత్వానికి నిదర్శనం

**ప్రజాపక్షం/తల్లాడ:** విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి బీజేపీ నియంతృత్వానికి నిదర్శనమని సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ ఆరోపించారు. మండల కేంద్రంలో ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కి నిరసిస్తూ బుధవారం ప్రదర్శన నిర్వహించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతీయుతంగా చేపట్టిన పార్లమెంట్ మార్చ్‌పై కేంద్ర పోలీసు బలగాలు లాఠీచార్జి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఖండించారు. 2014 నుంచి ఇప్పటివరకు బీజేపీ పాలనలో అనేక పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకేజీలు చోటుచేసుకున్నాయని, కోట్లాదిమంది విద్యార్థుల భవిష్యత్తు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఈ ఏడాది నీట్ పరీక్షా లీకేజీ కారణంగా సుమారు 32లక్షల మంది విద్యార్థులు తీవ్ర అనిశ్చితికి గురయ్యారని, పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినా కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరుతూ పర్యావరణవేత్త, సామాజిక కార్యకర్త, రామన్‌మెగసెసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్ చేప




ట్టిన ఆమరణ నిరాహారదీక్షను పట్టించుకోకుండా ఆయనను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు చలమాల విఠల్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, కొలికపోగు సర్వేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేశ్, వేలాద్రి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండకు కేటీఆర్ అభినందనలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** హైదరాబాద్ నందిన గర్‌లోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసంలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రాష్ట్ర సోషల్ మీడియా నాయకుడు వినుకొండ వెంకటేశ్వరరావు, మాజీ టీఎస్ఎస్ చైర్మన్, సోషల్ మీడియా కన్వీనర్ పాటిమీద జగన్మోహన్‌రావుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా వేదికగా ప్రభుత్వ లోపాలు, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్తున్న వినుకొండ వెంకటేశ్వరరావును కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.

## మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలి

**-మండల ప్రత్యేకాధికారి ముజాహీద్**



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి, మండల ప్రత్యేకాధికారి ముజాహీద్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గణేశ్వరం ప్రాథమికోన్నత పాఠశాలను మండల ప్రత్యేకాధికారి ముజాహీద్ సందర్శించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వండుతున్నారా లేదా అన్నది పరిశీలించారు. వంట ఏజెన్సీ వారితో మాట్లాడారు. వంటగది పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో పాఠశాలలోని సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఇటీవల పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పదవి విరమణ పొందారని గతేడాది నుంచి ఒక ఉపాధ్యాయురాలు ఖమ్మం డిప్యూటేషన్‌పై ఉందని ఉపాధ్యాయుల కొరత ఉందని ప్రత్యేకాధికారికి వివరించారు. ఈ సందర్భంగా ముజాహీద్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని తెలిపారు. వంటగదితో పాటు చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యమైన సరుకులను ఉపయోగించాలని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. పాఠశాల వాతావరణం, మధ్యాహ్న భోజనం చాలా బాగుందని వంట ఏజెన్సీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఫీక్ పాషా, ఉపాధ్యాయులు ఎ. విజయలక్ష్మి , ఎం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో అల్పాహార పథకం ట్రయల్ రన్



**ప్రజాపక్షం/బోనకల్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న అల్పాహార పథకం అమలుకు ముందుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ట్రయల్ రన్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు అల్పాహారం పూరీ వడ్డించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండి, చదువులో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. మంచి మార్కులు సాధించి కుటుంబానికి, కళాశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అల్పాహార పథకం ప్రారంభంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులకు సేవా పతకాలు



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** విధినిర్వహణలో ఉత్తమ సేవలందించిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పదమూడు మంది పోలీసు అధికారులు, సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఉత్తమ సేవ పతకాలను ప్రకటించింది. వాటిని బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీసు కమిషనర్ సునిల్‌దత్ సదరు అధికారులకు ఆ పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఉత్తమ సేవ పతకాలు మూడు, సేవ పతకాలు ఏడు, ఉత్కృష్ణ పతకాలు మూడు సాధించినట్లు తెలిపారు. పతకాలు అందుకున్నవారిలో వైరా ఏసిపి సారంగుల సారంగపాణి, ట్రాఫిక్ ఎస్సై మహ్మద్ మౌలానా, ఎస్ఐ అమీర్‌ఖాన్‌తో పాటు పలువురు సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి భోజా రామానుజం, రిజర్వు ఇన్‌స్పెక్టర్ కామరాజు పాల్గొన్నారు.

## చెట్టుకు ఢీకొన్న లారీ.. డ్రైవర్ మృతి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల పరిధిలోని టేకు లపల్లి గ్రామ శివారులో సోమవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కంటైనర్ లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీ కొ ట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కొని అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ మృతదేహాన్ని సుమారు నాలుగు గంటల పాటు శ్రమించి లారీ క్యాబిన్ నుండి వెలికితీ శారు. మృతుడిది కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాకు చెందిన మహమ్మద్ ఆరిఫ్ (30) గా గుర్తిం చారు. నిద్రమత్తులో డ్రైవింగ్ చెయ్యటంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్త పెనుబల్లి ఆస్పత్రికి తరలించారు. వియం బంజర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని అందువల్ల రైతులు వరి సాగుకి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయానికి సంబంధించిన ఎనిమిది శాఖల అధికారులు రైతులకు సూచించారు. బుధవారం పెనుబల్లిలోని రైతు వేదికలో జరిగిన ఎల్ నినో పైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పంచాయతీరాజ్ విద్యుత్ రెవిన్యూ నీటిపారుదల, గ్రామీణ, నీటిపారుదల శాఖ, పశు సంవర్ధక, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా పాల్గొన్నారు. మండలంలోని ఎనిమిది శాఖల అధికారులు సమన్వయంతో మండలంలోని అన్ని పంచాయతీ లలో రైతులతో సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని ఈ సదస్సులో ముఖ్యంగా పంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తహశీల్దార్ వీరభద్ర నాయక్, ఏవో ఏవీఎస్ ప్రసాద్ రాజు, నీటిపారుదల శాఖ డి ఈ రామారావు, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ విజయ, విద్యుత్ శాఖ ఏఈ భుజంగరావు, ఇన్చార్జి ఎంపీడీవో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు,లంకపల్లి సర్పంచ్ రాజాబాబు, గంగ దేవి పాడు సర్పంచ్ రాధాకృష్ణ చీకటి రామారావు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



**ప్రజాపక్షం/ముదిగొండ:** ఢీల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మంకోదాడ ప్రధాన రహదారిపై అంబేద్కర్ కేంద్రం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి ఘటనలపై పార్లమెంట్‌లో సమగ్రచర్చ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను అణిచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఈ మేరకు ప్రధాన రహదారిపై రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరకుని ఆందోళనకారులను శాంతింపజేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పాల్వంచలో ఏసిబి అధికారుల సోదాలు



ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచలో ఏసిబి అధికారుల సోదాలు బుదవారం కలకలం సృష్టించాయి. తెలంగాణ రెడ్కో (రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్) డిఈ ముత్యం వెంకటరమణ విధి నిర్వాహణలో అక్రమాలను పాల్పడి భారీ మొత్తంలో ఆస్థులు కూడబెట్టారని ఆరోపణలు . దీనితో ఏసిబి అధికారులు రంగంలోకి దిగారు. ఆదాయానికి మించి ఆస్థులు కలిగి ఉన్నాడని హైదరాబాద్ మాదాపూర్‌లోని డిఈ నివాసంతో పాటుగా మరో 15 ప్రాంతాల్లో ఏసిబి అధికారులు 8 బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వాహించారు. దీనికి కొనసాగింపుగా ఖమ్మం ఏసిబి డిఎస్‌పి వై. రమేష్‌బాబు ఆధ్వర్యంలో పాల్వంచ రాహుల్‌గాంధీ నగర్‌లోని డిఈ వెంకటరమణ బందువుల ఇంటిలో సోదాలు నిర్వహించారు.

## కార్పొరేట్ మెడికల్ బోర్డు ఫలితాలపై పునఃసమీక్ష చేయాలి



ప్రజాపక్షం/ఇల్లందు: సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డు ఫలితాలపై పునఃసమీక్ష చేపట్టి అనారోగ్య కార్మికులకు న్యాయం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎఐటీయూసీ)డిమాండ్ చేసింది. ఎఐటీయూసీ సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు ఇల్లందు ఏరియాలోని కేఓసీ, జేకేఓసీ5, ఏరియా వర్క్ షాప్, స్టోర్స్, ఎస్అండ్‌పీసీ, సివిల్ విభాగాల వద్ద కార్మికులు నిరసనలు చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ మెడికల్ బోర్డు కోసం వేలాది మంది ఎదురుచూస్తుండగా కేవలం 120 మందికే నిర్వహించి, అందులో 24 మందిని మాత్రమే ఇన్వాలిడేషన్‌కు అర్హులుగా ప్రకటించడం అన్యాయమన్నారు. బోర్డును రద్దు చేసి పెండింగ్‌లో ఉన్న కార్మికులందరికీ మళ్లీ నిర్వహించి, అర్హులను ఇన్వాలిడేషన్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ఫిట్ కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, వి జయరాజు, జక్కుల శ్రీనివాస్, దాట్ల వెంకటేశ్వర్లు, పి యుగేందర్‌తో పాటు పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి



ప్రజాపక్షం/ఇల్లందు: హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, బీమా తదితర సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ప్రగతి శీల హమాలీ అండ్ రైస్‌మిల్ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ)తహసీల్దార్‌కు, .జీసీసీ అకౌంటెంట్ శ్వేతకు వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షుడు బోళ్ల సీతారాములు, కార్యదర్శి వార శ్యామ్ మాట్లాడుతూ హమాలీల శ్రమ వల్లే సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా బియ్యం ప్రజలకు సకాలంలో చేరుతోందన్నారు. అయినప్పటికీ హమాలీలకు కనీస కార్మిక సంక్షేమ హక్కులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేసి, సంక్షేమ బోర్డు ఏర్పాటుట చేసి అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో కె రాజు, నాగేష్, రామచంద్రు, ఎం శ్యామ్, చంద్రమౌళి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య స్మారకస్తూపం పనుల పరిశీలన



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండలం రామానుజవరంలో అయోధ్య స్మారక స్థూపం పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్మాణ పనులను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, కుటుంబరావు, కొత్తపల్లి సీతారాములు, దొంకా రాములు, పిచ్చయ్య, లింగయ్యలు పాల్గొన్నారు.

## ఇసుక లారీల వల్ల ప్లే గ్రౌండ్ అస్తవ్యస్తం



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండల పరిధిలో స్థానిక (నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆటస్థలం) సీఎస్పీ వద్ద స్టోర్ గ్రౌండ్ కొన్ని సంవత్సరాల క్రింది నుండి క్రీడా ప్రియులకు, రోజువారి వాకింగ్ చేసే వారికి,సెంట్రల్ ఫోర్స్ ట్రైనింగ్ అయ్యే నిరుద్యోగులకు ఎంతో ఉపయోగంగా ఉండే ప్లే గ్రౌండ్ ను శివాజీనగర్, కొమ్ముగూడెం, గుండ్ల సింగారం ఇసుక ర్యాంపులకు లోడింగ్ కోసం వచ్చిన ఇసుక లారీలు స్థానిక ప్లే గ్రౌండ్ కు లారీలను యార్డ్ నిలిపినట్టుగా గ్రౌండ్లో నిలపడంతో ప్లే గ్రౌండ్ మొత్తం అస్తవ్యస్తంగా తయారైంది. ఈ సందర్భంగా బుధవారం క్రీడా ప్రియులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వాకర్స్ క్లబ్ వారు సంయుక్తంగా ఇసుక లారీలను ఆపారు.

# ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలి

- జులై 15 నుంచి ఎఫ్‌వోఎల్ సౌకర్యం నిలిపివేత
- మార్క్‌ఫెడ్ సరఫరా చేసే ఎరువులకు మాత్రమే రవాణా ఛార్జీలు
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం జులై 15 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా ఇప్పటి వరకు అమలులో ఉన్న ఫ్రైట్ ఆన్ లారీ (ఎఫ్‌ఓఎల్) సౌకర్యాన్ని నిలిపివేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో మార్క్‌ఫెడ్ గిడ్డంగుల లేదా రేక్ హెడ్ నుంచి సరఫరా అయ్యే ఎరువులకు సంబంధించిన రవాణా ఛార్జీలను మాత్రమే రైతుల నుంచి నిర్ణయించిన ధర ప్రకారం వసూలు చేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నిర్ణయించిన రవాణా ఛార్జీల జాబితాను అనుగుణంగానే వసూళ్లు చేపట్టాలని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పిఏసిఎస్) ఆర్థిక నష్టం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఎరువుల విక్రయానికి, రవాణా ఛార్జీల వసూళ్లకు వేర్వేరు రశీదు పుస్తకాలు నిర్వహించాలని రైతుల సంతకాలతో ప్రత్యేక రశీదులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పిఏసిఎస్ కార్యాలయం ఎరువుల విక్రయ కేంద్రాల్లో రవాణా ఛార్జీల వివరాలు ప్రత్యేక బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని, రైతులకు రవాణా ఛార్జీలపై సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు అవగాహన కల్పించాలన్నారు. కంపెనీ నుంచి నేరుగా ఎఫ్‌వోఎల్ విధానంలో సరఫరా అయ్యే ఎరువులకు ఎలాంటి రవాణా ఛార్జీలు వసూలు చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుని సహకరించాలని, ప్రభుత్వం సూచించిన రవాణా ఛార్జీలను మాత్రమే చెల్లించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి అదనపు మొత్తాలను వసూలు చేయరాదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# ‘సర్’ తో తహసీల్దార్లకు తప్పని తంటాలు..!

ప్రజాపక్షం/మణుగూరు: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం తహశీల్దార్లకు తంటాలుగా మారింది. కింది స్థాయి అధికారులు, బిఎల్‌వోల పై తహశీల్దార్లు ఎంత ఒత్తిడి తీసుకువచ్చినా అనుకున్న లక్ష్యాన్ని చేరలేకపోతున్నారు. దీంతో సర్ కార్యక్రమం తహశీల్దార్లకు సవాల్ మారింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించడం, నకిలి/తొలగింపు ఓట్లను ఏరివేయడంతో సిబ్బంది కొరత, క్షేత్రస్థాయి పరిశీలన, బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్ళి సేకరించిన వివరాలను పర్యవేక్షించడం తప్పులు దొర్లకుండా చూడటం తహశీల్దార్లకు అదనపు భారంగా మారింది. దీంతో సమయం లేకపోవడం, రోజువారీ రెవెన్యూ కార్యక్రమాలు, ధృవపత్రాల జారీ వంటి పనులకు అంతరాయం కలుగుతోంది. నిర్దేశిత గడువులోగా పూర్తి స్థాయి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సి ఉండటంతో ఉన్నతాధికారుల నుండి తీవ్రమైన ఒత్తిడి ఉంటోంది. ఓటర్లు బీఎల్‌వోలకు సరైన వివరాలు ఇవ్వకపోవడం, తప్పుడు సమాచారం ఇవ్వడం వలన సర్ ప్రక్రియలో తీవ్ర జాప్యం, ఇబ్బందులు ఎదురవుతాయి. అన్ని పనులు ఒకేసారి చెప్పడంతో తహశీల్దార్లకు తలపై మోయలేని భారంగా మారింది. ఏం చేయాలో అర్థం కాని పరిస్థితులలో తహశీల్దార్‌లు ఇబ్బందులు పడుతున్నారు.




ఆఖరికి కొంత మంది విద్యార్థులను తీసుకువచ్చి సర్ కార్యక్రమం చేయిస్తున్నారు. పై అధికారుల ఒత్తిడితో తహశీల్దార్లు ఉక్కిరిబిక్కిరి అయి అనారోగ్యం పాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. అసలే ఒక పక్క సర్ కార్యక్రమం, ఇతర పనులు పూర్తి కాలేదు. అంటే మరోప క్క వరుసగా మంత్రుల పర్యటనలు, ప్రోటోకాల్ తో ఊపిరి పీల్చుకోలేని విధంగా తయారైంద్ద తహశీల్దార్ల పరిస్థితి. పై అధికారులు పునారాలోచించి సర్ కార్యక్రమంలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేస్తే కార్యక్రమం త్వరగా పూర్తవుతుందని పలువురు ప్రముఖులు వాపోతున్నారు.

# రక్తంతో తడుస్తున్న రహదారి..!

- ప్రమాదం జరిగిన ప్రతిసారి భారీ మూల్యమే
- డివైడర్ లేక గాల్లో కలుస్తున్న ప్రాణాలు

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంసూర్యాపేట ప్రధాన రహదారి...నిత్యం వేలాది వాహనాలు పరుగులు తీసే అత్యంత రద్దీ మార్గం, భారీ లారీలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ బస్సులు, కంటైనర్లు, కార్లు, ద్విచక్రవాహనాలు ఇలా అన్ని రకాల వాహనాలు నిరంతరం ఈ రహదారి పైనే ప్రయాణిస్తుంటాయి. ఖమ్మం నగరానికి సమీపంలో ఉండటంతో చుట్టు పక్కల గ్రామాలతో పాటు కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి మండలాలు, సూర్యాపేట జిల్లా ప్రాంతాల ప్రజలకు ఇదే ప్రధాన మార్గం. అయితే ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ రహదారిలో కోదాడ క్రాస్‌రోడ్ నుంచి వరంగల్‌క్రాస్‌రోడ్ వరకు డివైడర్ లేకపోవడంతో ప్రతి రోజూ ప్రాణాలతో చెలగాటమాడుతోంది. ఎదురెదురుగా దూసుకొచ్చే వాహనాలు, అదుపు తప్పిన వేగం, ఓవర్‌టేకింగ్ ప్రయత్నాలు క్షణాల్లోనే ఘోర ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. తాజాగా జరిగిన ఘోర ప్రమాదం ఈ రహదారి ఎంతో ప్రమాదకరంగా మారిందో మరోసారి గుర్తు చేసింది. ఏకంగా డీసీఎం డ్రైవర్ తల తెగిపోవడం ప్రమాద తీవ్రతకు అద్దం పట్టింది. అమాయకులు ప్రాణాలు గాల్లో కలిసిపోయినా? కుటుంబాలు రోడ్డున పడినా? ఎన్‌హెచ్ అధికార యంత్రాంగంలో మాత్రం ఆశించిన చలనం కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మార్గంలో డివైడర్ ఉంటే ఎదురెదురుగా జరిగే ఢీ కొనివేతలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని వాహనాదారులు, స్థానికులు చెబుతున్నారు. ఎన్నో ప్రమాదాలు జరిగినా శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ప్రమాదం తర్వాత హామీలు వినిపించడం తప్ప ముందస్తు చర్యలు మాత్రం కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరెంత మంది ప్రాణాలు కోల్పోతే అధికారులు స్పందిస్తారా? ఈ ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరి మనసులో మెదులుతోంది. కోదాడక్రాస్‌రోడ్ నుంచి వరంగల్‌క్రాస్‌రోడ్ వరకు వెంటనే డివైడర్ నిర్మాణం చేపట్టాలని, అవసరమైన చోట్ల స్ట్రీట్ లైట్లు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ కంట్రోల్ చర్యలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరో ప్రాణం పోయిన తర్వాత కాదు. ఇప్పుడే స్పందించండి. డివైడర్ ఏర్పాటు చేసి అమాయకుల ప్రాణాలను కాపాడాలంటున్నారు.



**ప్రమాదకరంగా టర్నింగ్...**

నల్లపునేని కాశయ్యనగర్ నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మీదుగా భారత్‌గ్యాస్ వరకు రహదారి టర్నింగ్ అత్యంత ప్రమాదకరంగా మారింది. ఖమ్మం వైపు నుంచి వెళ్లే వాహనాలు, హైదరాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఈ ప్రాంతంలో అధిక వేగంతో దూసుకెళ్తుండటంతో ప్రమాదాల ముప్పు నిత్యం పొంచి ఉంది. ఈ కీలక మలుపు వద్ద వేగ నియంత్రణ చర్యలు, హెచ్చరిక సూచిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, కన్వెక్స్ మిర్రర్లు వంటి కనీస భద్రతా ఏర్పాట్లు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ టర్నింగ్ సమీపంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉండటంతో ప్రతిరోజూ రిజిస్ట్రేషన్ పనుల కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే 30వ వార్డులోని శ్రీ సాయి బృందావన్, ఆటోనగర్ కాలనీలకు చెందిన ప్రజలు కూడా ఇదే మార్గాన్ని వినియోగిస్తున్నారు. దీంతో రహదారి దాటే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాల భారీన పడే పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ ప్రమాదకర టర్నింగ్ వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, వేగ నియంత్రణ చర్యలు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# జూలూరుపాడు మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన



ప్రజాపక్షం/జూలూరుపాడు: జూలూరుపాడు మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృతంగా పర్యటించారు. జూలూరుపాడు మండలపరిధిలోని కొత్తూరు, మున్యతండా గ్రామలల్లో సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ లింక్ కాలువల భూ సర్వేను పరిశీలించారు సర్వే చేస్తున్న అధికారులతో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూ చించారు. ఈసందర్భంగా కొత్తూరు రైతులు దగ్గరలోనే సీతారామ పెద్ద కాలువ వెళుతుంది మళ్ళీ ఈ కొత్త కాలువ వలన భూముల నష్టపోతున్నామని కలెక్టర్ కు విన్నవించుకున్నారు. మొదట సర్వే పూర్తి కానివ్వండి తరువాత సమస్య ఏమైనా ఉంటే పరిష్కరిద్దామని తెలిపారు. అదే విధంగా పడమటి నర్సాపురంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జూలూరుపాడు మండలం. పడమట నర్సాపురం



గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను. ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ అంకిత్ విద్యార్థినుల విద్యా ప్రగతి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, వసతి సౌకర్యాలు. వంటి పలు అంశాలపై పరిశీలన చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చదువుల విషయంలో కానీ ఆహార విషయంలో కానీ అశ్రద్ధ చేయవద్దని సూచించారు స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు హాస్టల్ పాఠశాలలను తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

# పత్తి పంటకు ప్రాణం పోసిన వర్షాలు

-రెండు రోజుల వర్షాలతో రైతుల్లో కొత్త ఆశలు

ప్రజాపక్షం/దుమ్ముగూడెం: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు దుమ్ముగూడెం మండల రైతుల్లో కొత్త ఆశలు నింపాయి. ముఖ్యంగా వర్షాభావంతో వాడిపోతున్న పత్తి మొక్కలకు ఈ వర్షాలు ప్రాణం పోయడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఎండలతో తీవ్ర ఆందోళనలో ఉన్న పత్తి సాగుదారులు ఇప్పుడు పంటపై మళ్లీ ఆశలు పెట్టుకున్నారు. సాధారణంగా జూన్, జూలై నెలల్లో సమృద్ధిగా వర్షాలు కురవడంతో రైతులు పత్తి విత్తనాలు వేసి, వరి సాగుఉకు దుక్కులు దున్ని నారు సిద్ధం చేసుకుంటారు. అయితే ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో వ్యవసాయ పనులు ఆలస్యమయ్యాయి. ఇప్పటికే పత్తి విత్తనాలు వేసిన రైతులు తేమ లేక మొక్కలు వాడిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వర్షాలు లేకపోవడంతో పత్తి సాగును మధ్యలోనే నిలిపివేయాలనే ఆలోచనకు కూడా కొందరు రైతు లు వచ్చారు. మొక్కలు బతికించుకునేందుకు నీటి కోసం నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అయితే గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పరిస్థితి పూర్తిగా మారింది. వాలిపోయిన మొక్కలు తిరిగి తేరుకోవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. దుమ్ముగూడెం మండలంలో



ప్రతి ఏడాది సుమారు 22 వేల ఎకరాల్లో పత్తి, 25వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతుంది. ఈసారి వర్షాభావం కారణంగా పం టల సాగు ఆలస్యమవడంతో పాటు దిగుబడులపై ప్రభావం పడుతుందనే ఆందోళన రైతుల్లో నెలకొంది. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షా లు పత్తి పంటకు కొత్త జీవం పోయాయని, ఇదే తరహాలో మరికొన్ని రోజుల పాటు వర్షాలు కురిస్తే పంటలు గట్టెక్కే అవకాశముందని రైతు లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక వరి సాగుకు కూడా ఈ వర్షాలు అనుకూలంగా మారడంతో రైతులు వ్యవసాయ పనులను వేగవంతం చేస్తున్నారు.

# ఆదివాసీ ముద్దుబిడ్డ పూనెం హర్షితకు ఆత్మీయ సన్మానం



ప్రజాపక్షం/కరకగూడెం: కరకగూడెం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆదివాసీ ముద్దుబిడ్డ పూనెం హర్షిత రాష్ట్ర స్థాయిలో క్రీడారంగంలో ప్రతిభ కనబరిచి సాధించిన విజయాన్ని గుర్తిస్తూ ఆదివాసీ సర్పంచుల సంఘం, గ్రీన్ ఆదివాసీ, తుడుందెబ్బ, ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ నేటి ఆదివాసీ యువత విద్య, క్రీడలు, ఉద్యోగాలు, పరిపాలన, సాంకేతిక రంగాలు, సామాజిక సేవ తదితర అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత విజయాలతో పాటు సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని, రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ హక్కులు, పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం, 1/70 నియంత్రణ వంటి చట్టాల పరిరక్షణలో యువత చైతన్యవంతమైన పాత్ర పోషించాలని సూచించారు. పూనెం హర్షిత సాధించిన విజయం ప్రతి ఆదివాసీ విద్యార్థికి స్ఫూర్తిదాయకమని, గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్య, క్రీడలు, ప్రతిభాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని కోరారు.అదేవిధంగా ఆదివాసీ యువత తమ సంస్కృతి, సంప్రదాయాలు, భాషను కాపాడుకుంటూనే విద్య, ఉపాధి, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, సమాజ హక్కుల పరిరక్షణలో ఐక్యంగా పనిచేస్తేనే భావితరాలకు బలమైన భవిష్యత్తు నిర్మించగలమని అభిప్రాయపడ్డారు. చివరగా పూనెం హర్షితకు ఘనంగా శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి ఆదివాసీ సమాజానికి మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# విద్యా సామర్థ్యాలు మెరుగుపడాలి : డిఈఓ

ప్రజాపక్షం/పాల్వంచ : వెనుకబడిన విద్యార్థులకు రెమిడియేషన్ తరగతులను నిర్వహించి వారి అభ్యాసనా సామర్థ్యాలను మెరుగుపరచాలని, అలాగే వందశాతం ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాధికారి వాసంతి అన్నారు. పట్టణ పరిధి బొల్లోరుగూడెంలో గల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ పాద్యాయుల మూడు రోజుల శిక్షణా శభిరాన్ని బుధవారం అమె సందర్శించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ప్రాథమిక స్థాయిలో జరుగుతున్న మౌళిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. అదే విధంగా చదువులో వెకనబడిన విద్యార్థులను గుర్తించి వారకి అదనపు తరగతులు నిర్వహించి వారిలో సామర్థ్యాలను పెంపొందించాలని ఆదేశించారు. అదే విధంగా ప్రతీ కాంప్లెక్స్ పరిధిలోని మూడు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఎఫ్ఎల్ఎన్ కాంపిటెన్సీ పాఠశాలలుగా ప్రకటించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. మద్యాహ్న భోజనంలో మెనూ పాటించాలని, నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు పాఠశాల ప్రధానోపాద్యాయులు



చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో పిజిఐ ఫెర్ఫార్మెన్స్ గ్రేడ్ ఇండెక్స్‌లో మంచి ఫలితాలను రాబట్టి ఉన్నతమైన ర్యాంకులను సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో అడ్మిట్ అయిన ప్రతీ విద్యార్థి వివరాలను యూడైస్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ. శ్రీరామమూర్తి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## నాగన్న సంతాప సభను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు అరుణోదయ నాగన్న సంతాప బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆళ్లపల్లిలో బత్తిని సత్యం అధ్యక్షతన సంతాప సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు మెస్సు గోపాల్ మాట్లాడుతూ ఈనెల 3న అనారోగ్యంతో కన్నుమూసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు నాగన్నకు నివాళిగా జూలై 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంతాప బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున సంతాప సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి బట్టు సురేష్, నాయకులు తోట వీరభద్రం, పూనెం బక్కన్న, గోగ్గేల గదేరాజు, తెల్లం కృష్ణ, సారన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



ప్రజాపక్షం/బూర్గంపాడు: వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ)వెంకట పుల్లయ్య అన్నారు. బుధవారం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా బూర్గంపాడు మండలంలో ఆయన ఆధ్వర్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పీయూసీ, ఫిట్‌నెస్ పత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా అధిక పవర్ ఎల్ఈడీ, ఫాగ్ లైట్లు వినియోగిస్తే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పని సరిగా ధరించాలని, ఓవర్‌స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలకు జరిమానాలు విధించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి



ప్రజాపక్షం/దుమ్ముగూడెం:నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని దుమ్ముగూడుం మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ములకపాడులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన చేపట్టి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి లంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్‌పై సీబీఐతో పారదర్శక విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. విద్యార్థులపై లాఠీ చార్జ్‌లు, అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి సీతారామారావు, మోటుపల్లి నటరాజస్వామి, దర్శి సాంబశివరావు, పైడిగూడెం సర్పంచ్ కంగాల వెంకటేష్, జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ ఛైర్మన్ కనుబుద్ధి దేవ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు కెల్లా శేఖర్, గడ్డం బాలాజీ, జీరి సత్యనారాయణరెడ్డి, లంకా ప్రసాద్, సందీప్ రెడ్డి, సోడి సందేశ్వరరావు, కుంజా మల్లేష్, పాయం రాంబాబు, సత్తిబాబు, యడ్ల శంకర్, నీలంబాబు, వెంకటేష్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ



ప్రజాపక్షం/కారేపల్లి: వైరా మాజీ ఎంఎల్‌ఏ లావుడియా రాములు నాయక్ బుధవారం చీమలపాడు, పాటిమీదగుంపు గ్రామాల్లో పర్యటించి పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పాటిమీదగుంపు గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్, ఆర్ ఎంపీ పోతురాజు రమేష్ తండ్రి పోతురాజు కృష్ణయ్య దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. అలాగే అనారోగ్యంతో ఉన్న పాటి కోటయ్యను పరామర్శించి, ఇటీవల మృతి చెందిన బసవ రాంబాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ వైస్ ఛైర్మన్, సర్పంచ్ ధారావత్ మంగీలాల్, మాజీ ఎంపీటీసీ ధరంసోత్ శంకర్, మాజీ సర్పంచులు మాలోత్ కిషోర్, బానోత్ శంకర్, మౌనిక, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, పాటి శ్రీను, అజ్మీర భిక్కులాల్, బానోత్ ప్రసాద్, వీరబాబు, దారాత్ పూల్‌సింగ్, ఇస్లావత్ రాజాకుమార్, శీలంశెట్టి రాంబాబు, వెంకన్న, పాటి రమేష్, గుగులోతు హారు, భూక్య రాంకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని సందర్శించిన ప్రోగ్రాం ఆఫీసర్



ప్రజాపక్షం/పాల్వంచ : జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్ ఆదేశాలతో ప్రోగ్రాం ఆఫీసర్ ప్రతాప్, సిహెచ్‌ఓ నాగభూషణంలు శేఖరం బంజెర పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని, కరకవాగు సబ్ సెంటర్‌ను మంగళవారం సంధర్శించారు. ఈ సంధర్భంగా సిబ్బంది హాజరు పట్టికను, రిజిస్టర్లను, సిసిపి వ్యాక్సిన్, ఐఎల్ఆర్ గదిని పరిశీలించారు. తు సూచనలు, సలహాలు అందజేశారు.అనంతరం ఎంజేబిసిడబ్ల్యూ కళాశాలను సంధర్శించి ప్రిన్సిపాల్‌తో హెచ్‌పివి వ్యాక్సినేషన్‌పై చర్చించారు. దీనిపై విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాలన్నారు.

# రాహుల్‌గాంధీ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

**ప్రజాపక్షం/వైరా:** ఢిల్లీలో విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధి చేపట్టిన నిరసనను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడం, విద్యార్థులు, ముఖ్యంగా మహిళా విద్యార్థుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో బుధవారం వైరా రింగు రోడ్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తీవ్రంగా విమర్శించారు. నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో పేపర్ లీక్‌లు చోటు చేసుకోవడం వలన లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండురలు తీవ్ర ఆందోళను గురవుతున్నారని అన్నారు. ఇలాంటి ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం, సమస్యను పక్కనబెట్టి నిరసన తెలుపుతున్న విద్యార్థులను, వారికి అండగా నిలుస్తున్న ప్రతిపక్ష నాయకులను పోలీసులతో అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పించిందని, ఆ హక్కును వినియోగించుకుంటున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు.



విద్యార్థుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ మెడికల్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కాపా మురళీకృష్ణ, కౌన్సిలర్లు ఫణితి సైదులు, మోరు శ్రీకాంత్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు, పమ్మి అశోక్, రత్నం, వీరంశెట్టి సీతారాములు, దార్న రాజశేఖర్, వుంద్రు శ్యామ్‌బాబు, చెరుకూరి కిరణ్, జవ్వాజి నాగరాజు, పాలేటి నర్సింహారావు, రేచర్ల రాముడు, దురిశెట్టి నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పైపులైన్ పగిలిన పట్టించుకోరా..?

-కుక్కలు, పందుల స్వైర విహారం
-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మిషన్ భగీరథ పైపులు పగిలి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆరోపించారు. సిపిఐ బృందం బుధవారం కొత్తగూడెం అల్లిపురం రోడ్డులోని కొత్తగూడెం ప్రధాన సెంటర్‌లో పైపులైన్ పగిలిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పగడాల మల్లేష్ మాట్లాడుతూ రామాలయం ప్రాంతంలో కొత్తగూడెంకు తాగునీటిని అందించే మిషన్ భగీరథ పైపులైన్ పగిలి ఆరు నెలలు అవుతుందని నిత్యం ఈ రహదారి వెంట అధికారులు, మున్సిపల్ సిబ్బంది ప్రయాణిస్తున్న ఆ వైపు చూడటం లేదని తెలిపారు. పైపులైన్ లీకై రోడ్లపై మురుగునీరు నిల్వ ఉంటుందని ఆ మురుగు నీటిలో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. పైపులైన్ నీరు కూడా కలుషితం అవుతుందని తెలిపారు. ఆ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొత్తగూడెం అల్లిపురం రహదారి విస్తీర్ణంలో భాగంగా రోడ్డు అసంపూర్తిగా వదిలేసి మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేశారని దీనితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అసంపూర్తిగా రహదారులను నిర్మించడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. అధికారులు, మున్సిపల్ సిబ్బంది తక్షణమే పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టాలని, రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుడిగ ఉపేందర్, మహేష్, దుగ్యాల రాజు, చింతకాయల నవీన్, ఎస్‌కె సైదులు, నాగరాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట బైపాస్‌లో మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టి బొమ్మను బుధవారం దహనం చేశారు. దీనిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడంతో పాటు శాంతియుత నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు చేసిన లాఠీ ఛార్జ్‌కి నిరసనగా చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి హాజరయ్యి ప్రొటెస్ట్ చేశారు. అలాగే పేపర్ లీకేజీలపై బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ కౌన్సిలర్లు బానోత్ భాస్కర్, వెంపటి ఉమా, వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ సర్పంచ్‌లు కళ్లెం జాన్‌రెడ్డి, బండి సతీష్, మహేష్, భీమా, మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్లు పంతుల్ నాయక్, ముత్యం చిన్న కృష్ణారావు, బిఎస్ఎన్ఎల్ టెలికాం డైరెక్టర్ రంజిత్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, భూక్య సురేష్‌నాయక్, అజ్మీర అశోక్‌నాయక్, తిప్పని



రాజశేఖర్‌రెడ్డి, మున్సిపాలిటీ, ఖమ్మంరూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్‌నాయక్, తోట వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీను, వెంపటి రవి, వెంపటి సురేష్, చింతమళ్ల రవికుమార్, కందుకూరి వెంకటనారాయణ, గునిగంటి సురేష్, రమేష్, బత్తిని యాలాద్రి, నెల్లూరి వినోద్, ఏనుగు మహేష్, పిఎస్ఆర్ సోషల్‌మీడియా ఏపూరి తరుణ్, బద్రి సాయి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు కోల్పోకుండా ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 198, 213 పోలింగ్ బూత్‌ల బూత్ లెవెల్ అధికారులు(బిఎల్‌వో), బూత్ లెవెల్ ఏజెంట్లు(బిఎల్‌ఏ)తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో కొనసాగుతున్న సర్ కార్యక్రమం(ఓటర్ల ప్రత్యేక పరిశీలన కార్యక్రమం) పురోగతిపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు అయ్యాయి. ఇంకా ఎన్ని దరఖాస్తులు నమోదు చేయాల్సి ఉంది. ఓటర్ల షిఫ్టింగ్‌కు సంబంధించిన వివరాలు, పెండింగ్ అంశాలపై బిఎల్‌వోలు, బిఎల్‌ఏలతో చర్చించారు. కార్యక్రమం వేగవంతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కట్ల సంతోష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైందని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎలాంటి కారణాలతోను అర్హులైన ఓట్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఎల్‌వోలు ఫాతిమా, నాగూర్‌తో పాటు నాయకులు, ప్రతినిధులు నరేష్, మదుపల్లి కృష్ణ, నాగుల్ పాషా, వెంకటకృష్ణ, కొక్కిరేణి లింగయ్య, మహేష్, మంచికంటి అప్పారావు, బొల్లాపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలపై సిపిఎం, ప్రజాసంఘాల సర్వే

**ప్రజాపక్షం/బోనకల్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయం, సమీకృత సంక్షేమ బాలికల వసతి గృహంలో సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం, సీఐటీయూ నాయకులు సంయుక్తంగా బుధవారం సర్వే నిర్వహించారు. పిహెచ్‌సీలో ఖాళీ పోస్టులు, తాత్కాలిక సిబ్బందికి మూడేళ్లుగా వేతనాలు చెల్లింకపోవడం, రోగులకు పరుపులు పరుపులు, దిండ్ల కొరత ఉన్నట్లు గుర్తించారు. కెజిబివిలో మంచాలు పరుపులు లేక విద్యార్థినులు నేలపైనే నిద్రిస్తున్నారని పేర్కొంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పిహెచ్‌సీని 24 గంటల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బంధం రాజ్యం, మధిర డివిజన్ అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు, మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, సీఐటీయూ మండల కన్వీనర్ గుగులోతు నరేష్, గోవిందాపురం(ఎల్), సర్పంచ్ మంద కరుణ, తెల్లాకుల శ్రీనివాసరావు, పెద్దప్రోలు రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్దిదారునికి మంజూరైన చెక్కును పంపిణీ చేశారు. బుధవారం మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 60వేల చెక్కును లబ్దిదారుడు బోయపాటి నాగమణి శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, కొంటెముక్కుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్లగుండ్ల శ్రీనివాసరావు, నాయకులు అరివికట్ల సుధీర్, రేమళ్ల రమేష్, బండి వెంకన్న, దారావత్ రామ్మూర్తి, రాము, పూర్ణచందర్‌రావు, పాపులు, రవీందర్ పాల్గొన్నారు.



# ఎల్‌నినోను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** రాబోయే ఎల్‌నినో ప్రభావంతో సంభవించే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తిరుమలాయపాలెం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొని ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి మాట్లాడుతూ గురువారం నిర్వహించనున్న గ్రామ సభల్లో ప్రతి రైతు, ప్రతి పౌరుడికి ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు,నీటి సంరక్షణ అవసరంపై అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన, విద్యుత్, పశుసంవర్ధక, ఆర్ డబ్ల్యూస్, మిషన్ భగీరథ, డిఆర్‌డిఎ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల గ్రామ, మండలస్థాయి అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిఇ రమేష్‌రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి అపర్ణ, మండలస్థాయి అన్ని శాఖల అధికారులు సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# సుగణమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కందాల

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఇటీవల దారుణ హత్యకు గురైన చెన్న సుగణమ్మ కుటుంబ సభ్యులను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఈ ఘటన అత్యంత బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, బిల్లగిరి ధనుంజయ్‌రెడ్డి, మల్ల నరేందర్, చామకూరి రాజ్‌కుమార్, బోడ మంచానాయక్, రంగాపురం బాలకృష్ణగౌడ్, సంకీర్తనరెడ్డి, గుంటి పుల్లయ్య, ఆర్మీ రవి, పరికపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మృతులు కుంటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కందాళ పరామర్శ

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** పాలేరునియోజకవర్గ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఏదులాపురంమున్సిపాలిటీలో విస్తృతస్థాయిలో బుధవారం పర్యటించారు. ఈ మేరకు ముత్తగూడెం, గొల్లగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాసాని రాములు, మేకల నాగేశ్వరరావు, యాట వెంకటమ్మ, మలీదు వెంకట సిద్ధయ్యల కుటుంబాలను పరామర్శించారు. అలాగే అక్కడు ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బెల్లం వేణు, ఏదులాపురం సొసైటీ అధ్యక్షుడు జర్పుల లక్ష్మణ్‌నాయక్, నాయకులు ముత్యం పెద్ద కృష్ణారావు, మట్టా వెంకటేశ్వర్లు, రాజా, రామనాథం, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌పి రోహిత్ రాజు బుధవారం నిర్వహించారు. సీఐ వెంకటప్పయ్య స్వాగతం పలకగా, ఎస్‌పి సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రికార్డులు, పెండింగ్ కేసులు, స్టేషన్ నిర్వహణను పరిశీలించారు. ప్రాపర్టీ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు ఆస్తులు అప్పగించాలని, రౌడీ, హిస్టరీ షీటర్లపై నిరంతర నిఘా, సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల వివరాలు సకాలంలో నమోదు, పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, మట్కా, జూదం, పేకాట, బెట్టింగ్, గంజాయి రవాణపై కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు త్వరితగతిన సేవలు అందించాలని తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్‌పి, సిబ్బంది సమస్యలను కూడా తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో భద్రాచలం డీఎస్‌పీ అరుణ్ కుమార్, సీఐ వెంకటప్పయ్య, ఎస్‌బీ 2 ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్ఐలు శ్యాంప్రసాద్, జగన్మోహన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలి

**అదనపు కలెక్టర్ శ్రీజ**



**ప్రజాపక్షం/ఏన్కూరు :** ప్రస్తుత వాతావరణ ఎల్‌నినో ప్రభావం వల్ల ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలని, గ్రామాల్లో రైతులకు విస్తృతంగా ప్రచారం చేయాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావం, పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు పూర్తి అవగాహన కలిగించాలని అన్నారు. ఈ ఏడాది చాలా జాగ్రత్తగా ఆలోచించి పంటలను సాగు చేసుకోవాలని కోరారు. వర్షాలు వస్తాయనే ధీమాతో వరి, పత్తి, మిర్చి పంటలను సాగు చేసి నష్టపోవద్దని సూచించారు. ఆరుతడి పంటలైన పెసర, కంది, మినుము, జొన్న, కూరగాయాలను పండించుకోవాలని తెలిపారు. ప్రాజెక్టులకు నీళ్లల రావని, వచ్చిన కేవలం త్రాగునీటికి మాత్రమే విడుదల చేస్తారని చెప్పారు. ఏన్కూరు మండలంలో తేమ శాతం తక్కువగా ఉంటుందన్నారు. తొందరపడి పంటలు వేసుకుని నష్టపోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్, ఎంపీడీవో పల్లిభాగ్యశ్రీ, ఏవో నరసింహారావు, విద్యుత్ శాఖ ఏఈ ఉమాకాంత్, ఎంపీఓ జిపిఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఐటిడిఏ ఆధ్వర్యంలో యువజన శిక్షణ కేంద్రం ప్రారంభం





**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** గిరిజన యువతను స్వయం ఉపాధి వైపు నడిపించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట గిరిజన భవన్‌లో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటిడిఎ) భద్రాచలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన శిక్షణ కేంద్రాన్ని బుధవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఐడిడిఎ ప్రాజెక్టు అధికారి రాహుల్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి వారికి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. శిక్షణ అనంతరం యువత ఉద్యోగ అవకాశాలు పొందేలా ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ సంస్థలతో అనుసంధానం చేసే చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను తగ్గించడంతో పాటు స్థానిక యువతకు నైపుణ్యాల ఆధారిత ఉపాధిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇటువంటి కేంద్రాలు మరింత విస్తరించే దిశగా చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జిల్లా సెక్రటరీ కోలా లక్ష్మీ నారాయణ, మున్సిపల్ అధికారులు, ఐటిడిఏ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, శిక్షణా సంస్థల ప్రతినిధులు, స్థానియకులు గిరిజన సంఘాల ప్రతినిధులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# మోడీ దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/ఏన్కూరు:** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ అక్రమ అరెస్టుకు సరికాదని మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్ అన్నారు. బుధవారం స్థానిక ప్రధాన సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఏబ్లాక్ అధ్యక్షుడు వేముల కృష్ణ ప్రసాద్, జిల్లా కమిటీ కార్యదర్శులు కొప్పుల ప్రభావతిరెడ్డి, తంబళ్ల సామేలు, నాయకులు ముక్తి వెంకటేశ్వర్లు, మేధా ధర్మారావు, పూర్ణ కంటి మైసారావు, భూక్యా చందులాల్ నాయక్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నిమ్మల నాగేశ్వరరావు, ఒక్కంతుల సాగర్, పటాన్ మజీద్ ఖాన్, నల్లమల శివకుమార్, మాలోతు నరసింహారావు, నరేష్ జాదవ్, కట్టా సత్యనారాయణ, గుర్రం రవి, పంతగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం



**ప్రజాపక్షం/గుండాల:** నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఢిల్లీలో విద్యార్థులకు మద్దతుగా నిరసన తెలిపిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీలను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ గుండాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుర్రం పుష్పరాజ్, కాంగ్రెస్ నాయకులు వంకుడోత్ బీకోజీ, వాంకుడోగ్ రమేష్, భూక్య శ్రీను, నూనావత్ రవి, బొర్రా వెంకటేశ్వర్లు, వార్డు సభ్యుడు జే వీరన్న, ఎస్‌కే ఇస్రార్, బొంగు చంద్రశేఖర్, పల్లపు రాజేష్, బానోత్ నరేందర్, సూరబాక కిషన్, అరెం నరసింహారావు, పూనెం వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా నాయకుడు మండలోజు కిరణ్ పాల్గొన్నారు.

# ఆళ్లపల్లి 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 108 సమన్వయకర్త సతీష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న బీపీ ఆపరేటర్, స్టెతస్కోప్, గ్లూకో మీటర్, ఆక్సిజన్ సిలిండర్, ఏఈడీ పరికరం, స్ట్రెచర్లు, స్పైన్ బోర్డు, వీల్‌చైర్ తదితర అత్యవసర పరికరాలను పరిశీలించారు. రోగులను ఆసుపత్రికి తరలించే వరకు 108 సేవలు సిబ్బంది ప్రాథమిక వైద్యం అందించేలా అన్ని సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఆధునాతన జీపీఎస్ సాంకేతికతతో గ్రామాలకు తక్కువ సమయంలో చేరుకునే అవకాశం ఉందని, రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో వైద్యం అందించడంలో 108 సేవలు కీలకమని పేర్కొన్నారు. మండలంలో 108 అంబులెన్స్ సేవలు 24గంటలు అందుబాటులో ఉండేలా సిబ్బంది బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో 108 అంబులెన్స్ పైలెట్లు పరమ సునీల్ కుమార్, పరమ ఆకాష్, శ్రీహర్షి, ఈఎంటీ భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు హేయమైన చర్య

**భద్రాద్రి కొత్తగూడెం/భద్రాద్రి కొత్తగూడెం :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కాంగ్రెస్ మంత్రులు నిరసన తెలుపుతుంటే అక్రమంగా వారిని అరెస్టు చేయడం హేయమైన చర్యని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అమర వీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లకండువాలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున్ కార్గేలను అరెస్టు చేయడాన్ని నిరశిస్తూ హైదారాబాద్‌లో కాంగ్రెస్ మంత్రులు నిరసన తెలుపుతుంటే అరెస్టు చేయడం ఎంత వరకు సరైందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని చేతుల్లోనికి తీసుకుని బిజేపి రాక్షస పాలన సాగిస్తోందని ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కంచర్ల చంద్రశేఖర్, నాగ సీతారాములు, కోనేరు సత్యనారాయణ, ఆళ్ల మురళి కొత్వాల శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నిరసనల పేరుతో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించడం సరైంది కాదని బిజేపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తులు మద్దతిస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం బస్టాండ్ సెంటర్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బిజేపి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ దేశంలో అల్లర్లు, ఉద్రిక్త పరిస్థితులు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదని, ఇలాంటి పరిస్థితులు సమర్ధనీయం కాదన్నారు. దేశ సమైఖ్యత, రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య విలువలు పరిరక్షణ కోసం బిజేపి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసన

**ప్రజాపక్షం/అశ్వాపురం:** ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ అశ్వాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాహుల్‌గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణిస్తూ, ఇటువంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులను వీడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమ టేకు కలప స్వాధీనం

## -మ్యాజిక్ వాహనం పట్టుకున్న అటవీ శాఖ అధికారులు





**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం రేంజ్ అటవీశాఖ అధికారి కమల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన పెట్రోలింగ్‌లో ఆర్ కొత్తగూడెం రేంజ్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మ్యాజిక్ వాహనంలో తరలిస్తున్న 3 టేకు దుంగలు(0.255 ఘన మీటర్లు)స్వాధీనం చేసుకోగా, వాటి విలువ రూ 31,299గా అంచనా వేశారు. స్వాధీనం చేసుకున్న కలపను తదుపరి చర్యల కోసం భద్రాచలం అటవీశాఖ కార్యాలయానికి తరలించారు.

# మోడీ దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రాహుల్గాంధీ అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మోడీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. మోడీ నిరంకుశతత్వం కు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రధాని మోడీ, విద్యాశాఖ మంత్రి లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, మండల అధ్యక్షుడు కొడాలి గోవింద రావు, జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, మేకల వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి రాజేష్, కొత్తపల్లి నవీన్, గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎం జీవన్ జ్యోతి బీమా యోజన కింద రూ.2 లక్షల చెక్కు అందజేత



**ప్రజాపక్షం/చుంచుపల్లి:** చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ గ్రామానికి చెందిన తాళ్లూరి నాగమణి కుటుంబానికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా కింద రూ.2 లక్షల బీమా క్లెయిమ్ చెక్కును బుధవారం అందజేశారు. తాళ్లూరి నాగమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె సుజాతనగర్ ఎస్‌బీఐ శాఖ ద్వారా వార్షిక రూ.436 ప్రీమియంతో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో సభ్యత్వం పొందారు. ఆమె మరణానంతరం పథకం నిబంధనల ప్రకారం మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును ఆమె భర్త, నామినీ అయిన శ్రీనివాస్‌కు చుంచుపల్లి మండలం ఎస్‌హెచ్‌జీ సీసీ రామతిరుపతయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (సీఎఫ్ఎల్) కౌన్సిలర్లు కళ్యాణి, పవన్, నవీన్, వీఓఏ లక్ష్మీ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామికం

## -నిరసన ర్యాలీలో మంత్రి తుమ్మల




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : లోక్‌సభ పక్ష నేత రాహుల్ గాంధీ అప్రజాస్వామిక అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఏఐసిసి ఆదేశానుసారం టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ అప్రజాస్వామిక అరెస్టును నిరసిస్తూ నీట్ పేపర్ లీక్ పై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు బుధవారం కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి శాంతియుత నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అప్రజాస్వామికంగా అరెస్టు చేశారని నీట్ పరీక్షను కూడా సరిగ్గా నిర్వహించలేని అసమర్థత కేంద్ర ప్రభుత్వానిదన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులు ఢిల్లీలో వీధుల్లో



ఆందోళన చేస్తుంటే ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న యువతపై అత్యంత పాశవికంగా లాఠీఛార్జ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని నీట్ పేపర్ లీక్‌పై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పతనానికి కథం తొక్కిన యువతే నిదర్శమన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వాలు పరీక్షలు నిర్వహించ లేదని పాలకులను గద్దె దించారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఖాదర్‌బాబా, మాజీ ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి కొండబాల కోటేశ్వరరావు, పోట్ల నాగేశ్వరరావు, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, పులిపాటి వెంకయ్య, నాయకులు మద్దినేని బేబిస్వర్ణకుమారి, బానోత్ బాలాజీ, వడ్డెబోయిన నర్సింహారావు, చోటా బాబా, మిక్కిలినేని నరేందర్, రావూరి సైదబాబు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : నీట్ పేపర్ లీకేజీ పై ప్రధాని మోడీ మొండి వైఖరిని విడనాడాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 24న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను జయ ప్రదం చేయాలని కోరారు. బుధవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బంద్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వెంకటేష్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మస్తాన్ లు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీకి కారణమైన ఎన్‌టిఏ సంస్థను తక్షణమే రద్దు చేసి సుప్రీం కోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలన్నారు. లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. నీట్ పేపర్ లీకేజీపై దేశ వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చేస్తుంటే కనీసం దేశ ప్రధాని, బిజెపి నాయకత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. లీకేజీపై సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించేందుకు ప్రధాని మోడీ ఎందుకు ఆదేశించడం లేదన్నారు. దేశ వ్యాప్త బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు, ప్రజలు సహకరించాలని విద్యార్థి సంఘాల తరుపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బుర్రా మనోజ్, మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు త్రినాథ్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు లక్ష్మ ణ్ మురళి, పిడిఎస్‌యు నాయకులు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారితో ఖమ్మం అభివృద్ధి

## జాతీయ రహదారి ఆర్‌వోబి పనులను పరిశీలించిన మంత్రి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పూర్తయితే ఖమ్మం జిల్లా అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, ఆగస్టు ఒకటి నుంచి ఖమ్మం, వైరా, సత్తుపల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి ధంసలాపురం వద్ద గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి అసలు ప్రణాళికలో ధంసలాపురం వద్ద ఎగ్జిట్ లేకపోయినా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ధంసలాపురం, కల్లూరు, సత్తుపల్లి వద్ద ప్రత్యేక ఎగ్జిట్లు తీసుకు వచ్చామన్నారు. ధంసలాపురం ఎగ్జిట్ రైల్వే వంతెన ఆధారంగా నిర్మించబడిందన్నారు. ఆగస్టు ఒకటి నుంచి ఈ రహదారిపై వాహనాల రాకపోకలు ప్రారంభమైతే ఖమ్మం, వైరా, సత్తుపల్లి ప్రధాన పట్టణాల్లో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందన్నారు. ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి వైపు వెళ్లే దాదాపు 90 శాతం వాహనాలు ఈ జాతీయ రహదారిని వినియోగిస్తాయన్నారు. ప్రజలకు ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి భవిష్యత్తులో పరిశ్రమలు, వాణిజ్య, ఉపాధి అవకాశాలకు పెద్ద ఎత్తున దోహదపడుతుందన్నారు. రాజమండ్రికి ఈ రహదారి ద్వారా కేవలం రెండు గంటల్లో చేరుకోవచ్చునని తెలిపారు. అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్ పూర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి ప్రతిపాదన ఉందన్నారు. మణుగూరు నుంచి ఏటూరునాగరం మీదుగా నాగపూర్ వెళ్లే జాతీయ రహదారి కూడా రానుందన్నారు. కరీంనగర్, వరంగల్ నుంచి అమరావతి వెళ్లే రహదారి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఖమ్మం అశ్వారావుపేట రహదారిని



జాతీయ రహదారుల సంస్థకు అప్పగించామని నాలుగు లైన్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని తెలిపారు. వెంటనే డిపిఆర్‌ను సిద్ధం చేసి కేంద్రానికి పంపాలని అధికారులను ఆదేశించారు. అమరావతి రహదారికి సంబంధించిన సమస్యలను సమన్వయంతో పరిష్కరించి జిల్లా పరిధిలో పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. కామంచికల్ మీదుగా ఇల్లందు క్రాస్‌రోడ్డును పొన్నెకల్లు నుంచి అమరావతి రహదారికి రూ. 120 కోట్లతో అనుసంధానం చేస్తున్నామని ఆ రహదారి పూర్తయితే ఖమ్మం నగరంలోకి రాకుండానే వెళ్లేలా రింగు రోడ్డు ఏర్పడుతుందన్నారు. జాతీయ రహదారి నిర్మాణం కోసం తమ విలువైన భూములను అందించిన రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. గోదావరి జలాలను మున్నేరుకు తీసుకు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ వద్ద షెట్టర్లు మూసి బ్యాక్ వాటర్‌ను మంచుకొండ లిఫ్ట్ కాలువ ద్వారా మళ్లించి మున్నేరుకు నీటి ప్రవహాన్ని కొనసాగిస్తే భవిష్యత్తులో ఖమ్మం నగరానికి తాగునీటి సమస్య ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ యుగంధర్‌రావు, జాతీయ రహదారుల పిడి దివ్య, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం తనిఖీ



ప్రజాపక్షం/నేలకొండపల్లి : స్థానిక తహశీల్ కార్యాలయంను ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. కార్యాలయం లో పలు రికార్డులను పరిశీలించారు. వివిధ అంశాల పై రెవిన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. మండలం లో సర్ కార్యక్రమంలో డిజిటలైజేషన్ లో జిల్లాలోనే ఆదర్శంగా నిలవటం పై సంతృప్తిని వ్యక్తం చేశారు. బీఎల్ వోల కృషిని ప్రశంసిచారు. 16 గ్రామ పంచాయతీలలో నూరు శాతం పూర్తి చేసిన సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోనే నేలకొండపల్లి మండలం 94.13 శాతం పూర్తి చేశారని, గడువు కంటే ముందే నూరు శాతం పూర్తి చేసి జిల్లాలోనే నేలకొండపల్లి మండలం ను ఆదర్శంగా నిలవాలని సూచించారు. సర్ కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు, సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులను హరిస్తున్న మోడీ

## -లాఠీఛార్జీపై విచారణ జరిపించాలి : మహ్మద్ సలాం



ప్రజాపక్షం/ఖమ్మం : మోడీ ప్రభుత్వం ప్రజా హక్కులను హరించివేస్తుందని, పోలీస్ సహాయంతో ప్రజల గొంతును నొక్కేందుకు ప్రయత్నిస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం ఆరోపించారు. ఢిల్లీలో విద్యార్థి, యువజనులపై జరిగిన లాఠీఛార్జ్‌పై న్యాయ విచారణ జరిపించడంతో పాటు నీట్ లీకేజీ దోషులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఉన్న అవకాశాలను కూడా బిజెపి నేతలు అడ్డుకుంటున్నారని ఆయన తెలిపారు. దశాబ్ద కాలం తర్వాత యువతలో చైతన్యం రావడం అభినందనీయమని, లాఠీదెబ్బలకు ఎదురొడ్డి నిలిచిన యువత మనోధైర్యాన్ని చూసైనా బిజెపి తన తీరు మార్చుకోవాలన్నారు.బిజెపి నేతలు పేపర్ లీకేజీకి సంబంధించి బాధ్యత వహించకపోవడం శోచనీయమని పైగా బిజెపి పేపర్ లీకేజీ కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనను వక్రీకరించి పాకిస్తాన్‌తో ముడిపెట్టే ప్రయత్నాలు చేస్తుందని ఆయన తెలిపారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో విద్యార్థుల్లో అసహనం పెరిగి ఆందోళనకు దారి తీసిందన్న విషయాన్ని బిజెపి గ్రహించాలన్నారు. ఢిల్లీలో జరిగిన హింసాత్మక ఘటనలు, లాఠీఛార్జ్‌కు సంబంధించి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గిరిజన హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు

## - టిజిఎస్ గౌ. అధ్యక్షులు కల్లూరి
## - 13 మందితో రాష్ట్ర నూతన కమిటి
## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రమావత్ అంజయ్య నాయక్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : గిరిజన హక్కుల సాధన రాబోయే రోజుల్లో ఐక్యపోరాటాలు నిర్వహిస్తామని తెలంగాణ గిరిజన సమాఖ్య గౌరవ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్ స్పష్టం చేశారు. ఈమేరకు బుధవారం పాల్వంచలోని సిఆర్ భవన్లో గిరిజన సమాఖ్య నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు . ఇటీవల లారీ ఓనరస్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన టిజిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు విజయవంతమయ్యాయని, ఇందులో 25 మంది ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలో 13 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుని నూతన కమిటీని ప్రకటించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కల్లూరి వెంకటేశ్వరరావు( భద్రాద్రి జిల్లా), అధ్యక్షులుగా అజ్మీర రామూర్తి నాయక్ (ఖమ్మం జిల్లా), ప్రధాన కార్యదర్శిగా రమావత్ అంజనయ్య నాయక్ (నల్గొండ జిల్లా), ఉపాధ్యక్షురాలిగా వాడిత్య స్వరూప(మేడ్చల్ జిల్లా) సోందె కుటుంబ రావు (భద్రాద్రి జిల్లా) మూడ్ గణేష్ (కొత్తగూడెం మేయర్)రమావత్ సక్రు (రంగారెడ్డి జిల్లా) సహాయ కార్యదర్శులుగా జువారి రమేష్ (జనగామ) భూక్య శ్రీనివాస్ (భద్రాద్రి) రాజారామ్ (సూర్యపేట) వీరు నాయక్ (ఖమ్మం) కోశాదికారిగా నేనావత్ రూప్ సింగ్ (హైదరాబాద్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జరిగిన రాష్ట్ర మహాసభలు అత్యంత విజయవంతంగా ముగిశాయని, ఈ మహాసభలకు వివిధ జిల్లాల నుండి 173 మంది ప్రతినిధులు హాజరయ్యారని చెప్పారు. మొదటిరోజు నిర్వహించిన భారీ ర్యాలీ బహిరంగ సభను వివిధ జిల్లాల నుండి దాదాపు 5700 మంది గిరిజనులు తరలివచ్చి విజయవంతం చేశారని వెల్లడించారు. గిరిజనుల భూమి భుక్తి ప్రథమిక హక్కుల పరిరక్షణ కోసం నూతన కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ ఉద్యమాలను మరింత తీవ్రతరంగా చేస్తామని ప్రకటించారు.

# అమెరికాతో ఒప్పందాలు రద్దు చేయాలి

## -ఎస్‌కెఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



ప్రజాపక్షం/ ఖమ్మం : అమెరికాతో భారత్ కుదుర్చుకున్న వ్యవసాయ సంబంధిత వాణిజ్య ఒప్పందాలను తక్షణం రద్దు చేసుకోవాలని వ్యవసాయ రంగాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. స్థానిక సరితా క్లినిక్ సెంటర్‌లో ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అమెరికాతో భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు దేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయన్నారు. ఇప్పటికే సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగం ఈ ఒప్పందాల కారణంగా మరింత సంక్షోభంలోకి కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని రమేష్ డిమాండ్ చేశారు. ఎల్‌నినో నేపథ్యంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని రైతులకు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, యానాలి సాంబశివారెడ్డి, ప్రగతిశీల రైతు సంఘం నాయకులు బందెల వెంకయ్య, వివిధ సంఘాల నాయకులు స్వర్ణ రమేష్, పాశం అప్పారావు, నాగేశ్వరరావు, యర్రా శ్రీను, వీరభద్రం పాల్గొన్నారు.